
భీమడోలు: వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గోవింద నామస్మరణ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


నిడమర్రు: పెదనింద్రకొలను వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు


ఉంగుటూరు: కైకరం శివాలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


దెందులూరు : కనకదుర్గమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు

రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు అసత్య ప్రచారం

- కూటమి నాయకులకు సద్బుద్ధి ప్రసాదించాలని ఆలయాల్లో పూజలు
- పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నిడమర్రు: రాజకీయ దురుద్దేశంతోనే కూటమి నాయకులు తిరుమల లడ్డూపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని జెడ్పీటీసీ కోడే కాశి అన్నారు. శనివారం చంద్రబాబు చేసిన పాపలను ప్రక్షాళన చేయాలంటూ జెడ్పీటీసీ కోడే కాశి ఆధ్వర్యంలో పెదనింద్రకొలను వేణుగోపాల స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కోడే కాశి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నెయ్యి కల్తీ జరిగినట్లు భావిస్తే సీబీఐతో విచారణ చేయాలిగాని సిట్‌కు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. స్వామి వారి ప్రసాదంపై అసత్య ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడుకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైస్ ఎంపీపీ బండి రమణవిస్సాకు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరి రాంబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు నక్కా పైడియ్య, చినిమిల్లి శ్రీనివాసరావు, చినిమిల్లి సారధి, గుర్రాల ఆంజనేయులు, పనస వెంకట అప్పారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు అల్లాడి అబ్బులు, సొసైటీ మాజీ డైరెక్టర్ బెవర రాంబాబు, మాజీ ఎంపీటీసీ కొంచాడ గోవిందరావు తదితరులున్నారు.

కుట్ర పూరిత స్వభావం తొలగిపోవాలి

దెందులూరు: కూటమి ప్రభుత్వ పెద్దలకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని విజయవాడ కనకదుర్గమ్మ తల్లి ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు అన్నారు. శనివారం వైఎస్సార్‌సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నేతలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వం నేతలకు కుట్ర పూరిత స్వభావం తొలగిపోవాలని మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు నిర్వహించారు. తత్తడి వేదకుమారి కృష్ణ విజయవాడ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో కట్టా ఏసుబాబు, చల్లా మేరీ రాజు దెందులూరు కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో దేవుడు వారికి ప్రతిఫలం తప్పక చూపిస్తాడన్నారు. రాజకీయాలకు దేవున్ని సైతం వాడుకోవడం కూటమి ప్రభుత్వం నాయకులకే చెల్లిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిబంధనలకు అనుగుణంగా లేని నెయ్యిని వాడకుండా వెనక్కి పంపేశామని విలేకరుల సమావేశంలో చెప్పినప్పటికీ చంద్రబాబు అందుకు భిన్నంగా కల్తీ జరిగిందంటున్నారు. కల్తీ జరిగినప్పుడు సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో ఎందుకు విచారణ చేయించడం లేదని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీబీఐతో విచారణ చేయించాలని ప్రధానమంత్రికి లేఖ రాస్తే చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇదెక్కడ రాజకీయమని ప్రశ్నించారు.


ఉంగుటూరు: చల్లాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గణపవరం: రామాలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పెదవేగి : విజయరాయి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాయకుల పూజలు


పెదపాడు: అప్పనవీడు అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు

చంద్రబాబును దేవ దేవుడు క్షమించరు

భీమడోలు: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు చేసిన దుష్ప్రచారాన్ని ఆ దేవ దేవుడు క్షమించరని, తగిన శిక్ష తప్పదని వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండి పడ్డారు. శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి కలిసిందని విషం కక్కిన చంద్రబాబుకు స్వామి వారు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం భీమడోలు జంక్షన్‌లోని రూపక దేవాలయంలో ఆ పార్టీ శ్రేణులు పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ విషప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పాలనా పరమైన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలకు తెరతీసినట్లు విమర్శించారు. కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీటీసీలు ఆల్తి గోపి, గంటా శ్రీనివాసరావు, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాసరావు, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, జిల్లా ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పచ్చా బాబి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, నాయకులు కందులపాటి మురళీ, రంగబాబు, పులఖండం మధు, కిలపర్తి భాస్కరరావు, కూరపాటి రవి, మంగిరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల పూజలు

ఉంగుటూరు: చంద్రబాబు నాయుడికి వేంకటేశ్వర స్వామి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు శనివారం ఆలయాల్లో పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి విశిష్టతను, వైభవాన్ని దెబ్బతీసేలా దుర్బుద్ధితో రాజకీయ ప్రయోజనాల కోసం లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు వ్యాఖ్యానించడాన్ని నిరసించారు. కైకరంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పుప్పాల గోపి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక శివాలయంలో పూజలు చేశారు. చేబ్రోలులో తిమ్మయ్యపాలెం రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు యెలిశెట్టి బాబ్జి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్త బుజ్జి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు మనసాల నాగమణి, రాయిలక్ష్మి, షాజహాన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. నారాయణపురంలో ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉంగుటూరులో గ్రామ దేవత చల్లాలమ్మ ఆలయంలో నాయకులు పూజలు చేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, పత్తిపాటి దుర్గం, శ్రీనివాసరావు, రంగు వెంకటేశ్వరరావు, మంద జయలక్ష్మి పాల్గొన్నారు. రావులపర్రులో గాది రమణ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు.

చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలి

గణపవరం: సీఎం చంద్రబాబు, కూటమి నాయకులకు దేవుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ గణపవరం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపవరం బస్టాండు వద్ద సలాదివారి వీధిలోని కోదండరామాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు రాము ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సలాది రత్నకుమారి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రొంగల శ్రీను, ఎంపీటీసీ సభ్యులు బత్తి సీతామహాలక్ష్మి, దండు రవిరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు సలాది నరేష్, అడపా త్రినాథ్, చింతలపాటి కాశీ, పసుపులేటి నాగేశ్వరరావు, తంగెళ్ల వీరాస్వామి, గుమ్మళ్ల అంతర్వేది, ఎండీ ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసుల సుబ్రహ్మణ్యం పూజలు నిర్వహించారు.

రాట్నాలమ్మ ఆలయంలో పూజలు

పెదవేగి : వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదేశాలతో శనివారం పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూజలు నిర్వహించారు. పెదవేగి మండలం జెడ్పీటీసీ, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయబాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. విజయరాయిలో వేణుగోపాల వేంకటేశ్వరస్వామికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిరుమల లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు సరికాదు

పెదపాడు: తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు నాయుడు అసత్య ఆరోపణలు చేయడం సరికాదని పెదపాడు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పెదపాడు మండలంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ రామసీత, నాయకులు కట్నేని తులసీరామ్, బెజవాడ సత్యనారాయణ, ఎంపీటీసీ నాగరాజు, విజయరాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో ఫిజికల్ గెస్ట్ లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నత్తాని యేలు అన్నారు. శనివారం ఆయన కళాశాలలో మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఎంపీఈడీలో 55 శాతం మార్కులు పైబడి ఉండాలని అన్నారు. కళాశాల వెబ్‌సైట్ లేదా వ్యక్తిగతంగా కళాశాలలో, రిజిస్టర్ పోస్టులో దరఖాస్తులు పంపవచ్చన్నారు. వచ్చేనెల 3న సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీతం ఇస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

గణపవరం: విద్యార్థి దశ నుంచే పర్యావరణాన్ని పరిరక్షించాలని పంచాయతీ కార్యదర్శి డి.రామాంజనేయులు విద్యార్థులకు సూచించారు. శనివారం గణపవరం మండలం సరిపల్లెలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, పరిశుభ్రత, తడి, పొడి చెత్తల నిర్వహణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రామంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, యూనిట్ అధికారి, అధ్యాపకులు జి.వెంకట్రావు, పి.భాస్కరరావు, ఎస్.వెంకన్న పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో ప్రతిభ

దెందులూరు: మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని దెందులూరు ఎంఈఓ ఏవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన ఎంఈఓ కార్యాలయంలో మాట్లాడుతూ వ్యాస రచనలో దెందులూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఎల్.లక్ష్మి, కొవ్వలి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు ఐ పల్లవి, డిబేట్‌లో దెందులూరు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని అపర్ణ ప్రథమ స్థానాలు సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

గ్రామస్వరాజ్య స్థాపనకు కృషి చేయాలి


భీమడోలులో నినాదాలు చేస్తున్న విద్యార్థులు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు

భీమడోలు: గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్య స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని శ్రీవేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు బి.రవికుమార్, ఏ.మాధవి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ద్వారకాతిరుమల ఈవో మూర్తి ఆదేశాల మేరకు శనివారం కళాశాలలోని ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు భీమడోలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఎన్‌సీసీ అధికారి కె.శివశంకర్, ఎన్ఎస్ఎస్ అధికారులు బొమ్ము శశికాంత్, జి.నాగరాజులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉంగుటూరు: స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం నారాయణపురం మహాత్మ గాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ బీవీ శ్రీనివాసు పర్యవేక్షణలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

గణపవరం: గృహనిర్మాణాలను లబ్ధిదారులు వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని, అప్పుడే కేంద్ర ప్రభుత్వం అందించే రుణం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని తాడేపల్లిగూడెం డివిజన్ హౌసింగ్ డీఈ కేవీఎస్ ప్రసాద్ అన్నారు. శనివారం గణపవరం మండలం పిప్పరలో లేఅవుట్‌లో మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో గణపవరం మండల హౌసింగ్ ఏఈ కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, లేఅవుట్ అధికారులు పాల్గొన్నారు.

స్వీపర్‌కు డీపీఓ భరోసా

దెందులూరు: పోతునూరు గ్రామ పంచాయతీలో 1992 నుంచి స్వీపర్‌గా చేస్తూ జీతం రాక ఇబ్బందులు పడుతున్న చిరుద్యోగికి ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ భరోసా కల్పించారు. దెందులూరు మండలం పోతునూరు శివారు ఉంద్రాజవరం గ్రామానికి చెందిన మద్దుల కుటుంబరావు 1992 నుంచి పోతునూరు పంచాయతీ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. పంచాయతీ సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో కుటుంబరావు ఇబ్బంది పడుతున్నారు. దీంతో కుటుంబరావు, దుర్గ దంపతులు ఏడాది క్రితం ఏలూరులో జిల్లా పంచాయతీ అధికారిని కలిసి సమస్యను విన్నవించారు.స్పందించిన ఆయన కుటుంబరావును నైట్‌వాచ్‌మెన్‌గా నియమిస్తామని హామీ ఇచ్చారు.

గృహ నిర్మాణాలపై గ్రామ సభ

ఉంగుటూరు: చేబ్రోలు, ఉంగుటూరు, నారాయణపురంలో మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోజు మాట్లాడుతూ త్వరితగతిన గృహాలను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఉంగుటూరు, నారాయణపురం, చేబ్రోలులో సర్పంచ్‌ల అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు.

గుర్రం జాషువా, భగత్‌సింగ్ సేవలు చిరస్మరణీయం


భీమడోలు లైబ్రరీలో మహనీయుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న మండే సుధాకర్, విద్యార్థులు

భీమడోలు: నవయుగ కవి చక్రవర్తి, దళితవర్గ జ్వాల స్ఫూర్తి, కవి కోకిల గుర్రం జాషువ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం గుర్రం జాషువ 129వ జయంతి, విప్లవ వీరుడు భగత్‌సింగ్ 117వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. వారి చిత్రపటాలకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుధాకర్ మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ జి.రమాకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో గుర్రం జాషువా జయంతి

ఉంగుటూరు: నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నారాయణపురం హైస్కూల్లో గుర్రం జాషువా జయంతిని శనివారం నిర్వహించారు. కైకరం హైస్కూల్లో విద్యార్థులు నృత్యం ద్వారా జాషువా గొప్పతనాని తెలియజేశారు. హెచ్ఎం ప్రసాదరావు, తెలుగు ఉపాధ్యాయులు జాషువా కవిత్వం విశిష్టతను తెలియజేశారు. తెలుగు ఉపాధ్యాయులు రాకుమారి, ఇందిరా సుభాషిణి, రవి మాట్లాడారు. నారాయణపురం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ కొండారవి తదితరులు జాషువా కవిత్వాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు రెడ్డియ్య, రాజు, మణీంద్ర లావణ్య పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉపాధి అవకాశాలు మెండు


పోలసానిపల్లిలో మాట్లాడుతున్న రాష్ట్ర రీజనల్ ఎంప్లాయిమెంట్ అధికారి రామ్మోహనరావు

భీమడోలు: విద్యార్థులు క్రమశిక్షణ, శ్రమ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని రాష్ట్ర రీజనల్ ఉపాధి కల్పనాధికారి రామ్మోహనరావు అన్నారు. పోలసానిపల్లి గీతాంజలి కళాశాలలో శనివారం జిల్లా యువజన సర్వీస్ శాఖ ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ యువతీ యువకులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ ఎం.గౌతమ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రీజనల్ ఉపాధి కల్పనాధికారి రామ్మోహనరావు, జిల్లా సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మధు భూషణ్‌రావు, మేనేజర్ సత్యనారాయణ, జిల్లా కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ ప్రవీణ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కళాశాల యువతీ యువకులతో చర్చాగోష్టిని నిర్వహించి వారి నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు.జిల్లా సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మధుభూషణ్‌రావు మాట్లాడుతూ కళాశాలలో అక్టోబర్‌లో ఇంటర్, డిగ్రీ పాసైన విద్యార్థులకు జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. జిల్లా ఉపాధి ప్లేస్‌మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, సూపరింటెండెంట్ కెనడీ, వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమడోలు తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం


భీమడోలు తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ బి.రమాదేవి

భీమడోలు: భీమడోలు తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో కలెక్టర్ సెల్వి ఆదేశాల మేరకు శనివారం భీమడోలు సచివాలయం-2లో తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ బి.రమాదేవి పూజలు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాలను ఆర్ఐ కిరణకుమారి, ఇతర సిబ్బంది ప్రారంభించారు. ఇప్పటి వరకు ఉన్న సచివాలయం 2 సిబ్బందిని పక్కనే ఉన్న ఆర్‌బీకేల్లోకి పంపించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, వీఆర్‌వోల అసోసియేషన్ అధ్యక్షుడు కందులపాటి శంకర్, ప్రతినిధులు వినయ్, సాల్మన్‌రాజు, గోవింద్‌లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గణపవరం విద్యార్థులు


రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

గణపవరం: రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు గణపవరం బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం మూర్తి తెలిపారు. శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలు గణపవరం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. అండర్ -14 విభాగానికి బాలురు నలుగురు, బాలికలు ఐదుగురు ఎంపికయ్యారని, అండర్-17 విభాగంలో బాలురు నలుగురు, బాలికలు ముగ్గురు, అండర్-19 విభాగంలో బాలురు ఐదుగురు, బాలికలు ముగ్గురు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ పద్మావతిని ఆయన అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సాయిరామ్ ఎంపిక

భీమడోలు: ఏలూరులో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భీమడోలు శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాల క్రీడాకారుడు పి.సాయిరామ్ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. భీమడోలు శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శనివారం క్రీడాకారుడికి ప్రశంసా పత్రాన్ని అందించి ప్రిన్సిపల్ బొమ్ము రవికుమార్, అధ్యాపక బృందం అభినందించారు. క్రీడాకారుడిని ప్రిన్సిపల్, పీడీ సురేష్, ఎన్‌సీసీ కెప్టెన్ కె.శివశంకర్‌లు అభినందించారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఉంగుటూరు: ఉంగుటూరులో సర్పంచి బండారు సింధు అధ్యక్షత గర్భిణులకు శనివారం సామూహిక సీమంతం నిర్వహించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బీవీ లక్ష్మి, ఎంపీడీవో రాజ్ మనోజు, ఉప సర్పంచి జగదీష్, బీజేపీ నాయకురాలు అడపా శోభారాణి, ఈవోపీఆర్డీ, పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈగా వివేకానంద

దెందులూరు: దెందులూరు మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా వివేకానందను నియమిస్తూ కలెక్టర్ కే. వెట్రిసెల్వి శనివారం లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. వివేకానంద ప్రస్తుతం చింతలపూడి మండల హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు.

పాఠశాల పరిశీలన

ఉంగుటూరు: నారాయణపురంలో సర్పంచి దిడ్ల అలకానంద అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్ 2047 గ్రామసభ శనివారం నిర్వహించారు. ఈ సభలో ఎంపీడీవో రాజ్ మనోజు పాల్గొన్నారు. ఉపసర్పంచి వార్డు సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలను ఎంపీడీవో రాజ్ మనోజు పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయండి


ధాన్యం కొనుగోలు సిబ్బందిని వివరాలు అడుగుతున్న అధికారులు

గణపవరం: అన్ని గ్రామాల్లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ అండ్ ఎండీ అజీర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. శనివారం గణపవరం మండలం కేశవరంలోని రైతు సేవాకేంద్రాన్ని ఆయన సందర్శించి అక్కడి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదాములను ఆయన పరిశీలించారు. అనంతరం ధాన్యం కొనుగోలుపై జిల్లా ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో సమూన్ మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సూచించారు. పలు సమస్యలను రైతులు సమూన్ దృష్టికి తీసుకువెళ్లారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులంతా హమాలీలు, ట్రాన్స్‌పోర్టు వాహనాలు, గోనె సంచులు వంటివి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు వేసుకోవాలని అధికారులకు సూచించారు. వరదరాజపురంలోని షిర్డి సాయినాథ రైస్‌మిల్లును పరిశీలించారు.

గ్రామ సభల లక్ష్యాలు సాధించాలి

దెందులూరు: ప్రతి గ్రామంలోనూ గ్రామసభలు లక్ష్యాలను సాధించాలని దెందులూరు మండలం ప్రత్యేక అధికారి గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం దెందులూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ తోట ఏసమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మన ఇల్లు మన గౌరవం స్వచ్ఛ భారత్ విజన్-2047 లక్ష్యాలను ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఉద్యోగులు సమష్టి ప్రణాళికతో సాధించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ బీ.సుమతి, ఎంపీడీఓ వీ.శ్రీలత, గారపాటి కొండయ్య చౌదరి, యిప్పిలి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కొవ్వలి, పోతునూరు, చల్ల చింతలపూడి, పెరుగ్గూడెం, గోపన్నపాలెం, సానిగూడెం, గాలయగూడెం, సీతంపేటలో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు.

బాలికల హాస్టల్‌కు కొత్త భవనాలు నిర్మించాలి

గణపవరం: శిథిలావస్థకు చేరిన స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్ భవనాలు తొలగించి నూతన భవనాలు నిర్మించాలని గణపవరం సీపీఎం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం గణపవరం సీపీఎం కార్యాలయంలో చిన్నం చిననాగేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో జిల్లా సీపీఎం కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చి మూడు నెలలు దాటినా ఎన్నికల హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. గణపవరం మండల సీపీఎం కార్యదర్శిగా మేడిశెట్టి పెంటారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.